కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ సత్యనారాయణ

సీసీసీ నస్పూర్, జనవరి 29 : జాతీయస్థాయి కుంగ్‌ఫూ, కరాటే పోటీల్లో సీసీసీ నస్పూర్ విద్యార్థులు ప్రతిభ చూపి, బహుమతులు అందుకున్నారు. కీర్తి శేషులు రఘుపతిరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 28న మంచిర్యాలలో జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. సీసీసీ నస్పూర్ బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు సింగిల్ కటాస్, టీం కటాస్ విభాగంలో రమాకాంత్, మహ్మద్ రెహాన్, ఉత్తయనంద, అశ్రిత్, నందన, అన్షిత్ ప్రథమ.., స్నేక్ష, రాకేష్, అవని, నేహా ద్వితీయ.., శాన్వి, శ్రీహరిహి, మన్విత్, జ్యోత్స్న, వినిల్ తృతీయ స్థానంలో విజయం సాధించారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, కౌన్సిలర్ గెల్లు రజిత, పాఠశాల ఇన్‌చార్జి సారిక, కవిత, కరాటే మాస్టర్ రంగ రమేశ్ అభినందించారు.

అలరించిన వార్షికోత్సవం

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

చెన్నూర్ టౌన్, జనవరి 29 : చెన్నూర్ పట్టణంలో చిన్న మున్సి పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు అలరించాయి. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, నాటికలు ఆహుతులను ఆద్యంతం ఆకట్టుకున్నాయి. పట్టణం లోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ సయ్యద్ నజముల్ హుస్సేన్, గౌరవ అతిథిగా డా.ప్రియ హసన్ హాజరయ్యారు. పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు త్రిష్య, పాఠశాల ప్రెసిడెంట్ ఇస్మాయిల్ అహ్మద్, సెక్రటరీ జలాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విపత్తు రెస్క్యూ కార్యక్రమాలపై అవగాహన

రెస్క్యూ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్న ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం

కాసిపేట, జనవరి 29 : కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం విపత్తుల రెస్క్యూ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా విపత్తు రెస్క్యూ విధానాలపై ప్రదర్శన ద్వారా వివరించింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, తహసీల్దార్ భోజన్న, విజయవాడ ఎన్‌డీఆర్‌ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ బిటన్ సింగ్, ఓరియంట్ కంపెనీ అధికారులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

- ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ బదావత్ సంతోష్

మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, జనవరి 29 : ప్రజలు పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ రాహుల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆర్డీవో రాములు, మంచిర్యాల, జైపూర్ ఏసీపీలు తిరుపతిరెడ్డి, మోహన్, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. 2016 జిల్లా ఏర్పాటు అనంతరం ఇప్పటి వరకు 2012-22 వరకు వివిధ కేసుల్లో 447 మంది బాధితులకు రూ.4,75,44,750 పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యుల ప్రతిపాదన మేరకు మందమర్రి మండలం ఎర్రగుంటపల్లిలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను మూసివేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దండేపల్లి మండలం లింగాపూర్‌లో ప్రజల సౌకర్యార్థం అప్రోచ్‌రోడ్డు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు విచారణతో పాటు ఎఫ్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సంబంధిత ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఎస్ఐల సమన్వయంతో విచారణ ప్రక్రియ వేగంగా జరుపుతామని తెలిపారు. సివిల్ రైట్స్‌డే సందర్భంగా సీఐలు, ఎస్ఐలు గ్రామ సభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, కమిటీ సభ్యులు వెంకటేశం, అంజయ్య, సత్యనారాయణ, లింగయ్య, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మాధవన్, సరోజ, అధికారులు పాల్గొన్నారు.

సహజ పర్యావరణాన్ని రక్షించాలి ..

అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగు పర్చడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

బెల్లంపల్లి, జనవరి 29 : బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం పద్మశాలీభవన్‌లో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిల్, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని ఆయన కోరారు.

రూ.కోటి పరిహారం చెల్లించాలి

బెల్లంపల్లి, జనవరి 29 : జీడీకే-2 ఇంక్లైన్ గని ప్రమాదంలో మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతి చెందగా, బాధిత కుటుంబానికి సింగరేణి యాజమాన్యం రూ.కోటి పరిహారం చెల్లించాలని టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి మణిరామ్‌సింగ్, ఉపాధ్యక్షుడు గద్దెల నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల అర్బన్, జనవరి 29 : మంచిర్యాల, నస్పూర్, హాజీపూర్ మండలాల్లోని కేజీబీవీల్లో ఖాళీగా పోస్టుల నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంఈవో జాడి పోచయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ మంచిర్యాలలో స్కావెంజర్, నస్పూర్‌లో అసిస్టెంట్ కుక్, హాజీపూర్ డ్రై స్వీపర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఏడోతరగతి చదువుకొని 18 నుంచి 45 ఏండ్ల మధ్య ఉండి, స్థానికులైన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. దరఖాస్తులను ఆయా ఎంఈవో కార్యాలయంలో ఫిబ్రవరి 2వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు సమర్పించాలని కోరారు.

ఆంగ్ల మాధ్యమ పోటీలు

దండేపల్లి, జనవరి29 : దండేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈఎల్‌టీఏ) ఆధ్వర్యంలో ఆంగ్ల మాధ్యమ మండలస్థాయి స్పెల్ విజార్డ్, స్కిట్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. స్పెల్ విజార్డ్‌లో వెల్గనూర్ జడ్పీ ఉన్నత పాఠశాల (ప్రథమ), జడ్పీఎస్ రెబ్బెన్‌పెల్లి (ద్వితీయ).., స్కిట్ పోటీల్లో వెల్గనూర్, మామిడిపెల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందారు. విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మక్క-సారలమ్మ దుకాణాల వేలం

మంచిర్యాల ఏసీసీ, జనవరి 29 : మంచిర్యాలోని గోదావరి వద్ద జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర దుకాణాల వేలాన్ని సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో గద్దెల వద్ద నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఫిబ్రవరి 21 నుంచి 24వ తేదీ వరకు జాతర జరుగనున్నది. కొబ్బరికాయలు, పూజా సామగ్రి, బెల్లం అమ్ముకునేందుకు రూ.లక్ష 51 వేలకు, లడ్డు, పులిహోర ప్రసాద విక్రయాలను రూ.90 వేలు, తైబజార్ నిర్వహణను రూ.2.68 లక్షలకు, శీతల పానియాలు రూ.58 వేలు, కోళ్లు అమ్ముకునేందుకు రూ.లక్ష 81వేలు, అమ్మవార్లకు సమర్పించే ఒడిబియ్యం, వస్త్రాలు, బెల్లం, కొబ్బరి ముక్కలు పోగు చేసుకునేందుకు రూ.66 వేలకు పాట పాటినట్లు ఈవో ముక్త రవి వెల్లడించారు. 2022 జాతర కంటే ఈ ఏడాది రూ.2.34 లక్షలు అధికంగా వచ్చినట్లు తెలిపారు. వేలం అనంతరం గద్దెలను దర్శించుకున్నారు.

సీఎంవోఏఐ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రెడ్డి

శ్రీరాంపూర్, జనవరి 29 : శ్రీరాంపూర్ డివిజన్ సింగరేణి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సీఎంవోఏఐ) అధ్యక్షుడిగా ఏరియా క్వాలిటీ ఇన్‌చార్జి కే వెంకటేశ్వర్‌రెడ్డి ఎన్నికయ్యారు. జీఎం సంజీవరెడ్డి రిటర్నింగ్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. అధ్యక్షుడిగా కే వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా లక్కాకుల మహేశ్, కాందారి కిరణ్‌కుమార్, ఏరియా కార్యదర్శిగా ఎంవీఎన్ చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శిగా షేక్ మహ్మద్ గౌషిపాషా, ఆర్ భీమన్న, కోశాధికారిగా బానోత్ రాము, సహాయ కోశాధికారిగా కోటేశ్వర్‌రావు ఎన్నికైనట్లు జీఎం ప్రకటించారు. కాగా, జీఎం ఆఫీస్‌లో మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. నాయకులు బండి తిరుపతి గోపతి తిరుపతి, రాజేశ్వ రెడ్డి, ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ పాల్గొన్నారు.

ఒకరిపై కేసు

కాసిపేట, జనవరి 29 : కాసిపేట మండలం కొమటిచేను గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్‌పై దాడి చేసిన రాంటెంకి శివరాంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు. కోమటిచేను లోని శివ చికెన్ సెంటర్ పొయ్యిలో కట్టెలు కుప్పగా ఉండడాన్ని గమనించి శివరాంను డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రశ్నించారు. శివరాం ఆఫీసర్‌పై దాడికి ప్రయత్నించాడు. డిప్యూటీ ఫారెస్ట్ రేంజర్ ప్రవీణ్ నాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు. ఇదిలా ఉండగా, ఫారెస్ట్ ఆఫీసరే తనపై దాడి చేశాడని శివరాం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సైకిల్‌పై వచ్చిన వ్యక్తి తనకు కట్టెలు అమ్మాడని, ఫారెస్ట్ ఉద్యోగినంటూ ప్రవీణ్ నాయక్ వచ్చి కట్టెలు ఎక్కడివంటూ కట్టెతో కొట్టాడని పోలీసులకు తెలిపాడు.

అన్నదమ్ముల రిమాండ్

న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల రాస్తారోకో

రాస్తారోకో చేస్తున్న కుటుంబ సభ్యులు

దండేపల్లి, జనవరి 29 : ఎలాంటి విచారణా చేయకుండానే పోలీసులు అన్నదమ్ములను అరెస్టు చేసి, రిమాండ్ చేయడంపై కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ దండేపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. వివరాలిలా.. లింగాపూర్‌కు చెందిన నంది సుమను మత మార్పిడి చేయాలని అదే గ్రామానికి చెందిన కొందరు అన్య మతస్తులు ఒత్తిడి చేశారు. ఈ విషయాన్ని ఆమె భర్త నరేశ్‌కు తెలిపింది. 27న చర్చి పాస్టర్‌ను, ఒత్తిడి చేసిన అన్యమతస్తులతో నరేశ్ వాగ్వాదానికి దిగాడు. ఇంతలో నరేశ్ తమ్ముడు సురేశ్ కూడా అక్కడికి చేరుకొని గొడవ ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించాడు. ఇంతలో పాస్టర్, అక్కడున్న అన్య మతస్తులంతా సురేశ్‌ను చితకబాదారు. అనంతరం సురేశ్‌పై పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేయకుండానే వారి ద్దరిపై ఎస్ఐ కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారంటూ కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు. గతంలో సురేశ్‌పై కొందరు కత్తులతో దాడి చేస్తే 20 రోజుల తర్వాత గానీ కేసు నమోదు చేయని పోలీసులు.. ఈ వివాదంలో ఇంత త్వరగా స్పందించడం వెనుక మర్మమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఎస్ఐ ప్రసాద్ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకొని నచ్చజెప్పి ఆందోళన విరమించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు తహసీల్దార్ సంధ్యారాణిని కలిసి పరిస్థితిని వివరించారు.

మూడు గంటల్లో ముగింపు

సామాజిక తనిఖీ వివరాలు వెల్లడిస్తున్న ఏపీవో

నెన్నెల, జనవరి 29 : నెన్నెలలో ఈజీఎస్ పనుల పురోగతి, నిధుల వినియోగం, కూలీలకు కులి చెల్లుబాటుపై సోమవారం నిర్వహించిన 13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక తూతూ మంత్రంగా సాగింది. నామమాత్రపు పనులపై పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా చేపట్టినప్పటికీ తనిఖీ సక్రమంగా చేయక కేవలం మూడు గంటల్లోనే ముగించారు. 2021-22 సంవత్సరానికిగాను బృందాలు గ్రామాల్లో తనిఖీ చేపట్టాయి. 19 పంచాయతీల్లో 307 పనులకు గాను రూ.3,23,85,744 పనులు చేపట్టారు. అదనపు డీఆర్డీవో దత్తురావ్, ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో చేపట్టిన పనుల తీరుపై తనిఖీ సక్రమంగా చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీల్లో చేపట్టిన పనులు, హరితహారం నర్సరీల్లో మొక్కల పెంపకం, నాటడం, నీళ్లు పోయడంపై సమగ్రంగా తనిఖీ చేపట్టలేదని ప్రజావేదిక వద్ద కొందరు బాహాటంగా విమర్శించినప్పటికీ వేదికపై ఉన్న అధికారులు పట్టించుకోలేదు. కేవలం రూ.6,749 రికవరీకి ఆదేశించారు. ఇంతటితోనే ప్రజావేదికను పూర్తి చేయడంతో అధికారుల తీరుపై మండిపడ్తున్నారు. ఈ ప్రజావేదికలో విజిలెన్స్ అధికారి సురేశ్, అంబుడ్స్‌మన్ అధికారి శివరాం, అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి శంకరమ్మ, ఎంపీడీవో వరలక్ష్మి, ఏపీవో నరేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు పొనకల్ సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం

పొనకల్ వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం

జన్నారం, జనవరి 29 : మండల కేంద్రంలోని పొనకల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శీలం రమేశ్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెడుతున్నట్లు డీసీవో నర్సయ్య తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పొనకల్ సహకార సంఘానికి చెందిన 9 మంది డైరెక్టర్లు ఒక్కటిగా చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి డీసీవో శ్రీనివాస్‌రెడ్డికి ఈ నెల 6న నోటీసు అందజేశారు. ఆయన దానిని రాష్ట్ర కో-ఆపరేటివ్ సెక్రటరికీ నివేదించారు. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర కోఆపరేటివ్ సెక్రటరి నుంచి చైర్మన్ శీలం రమేశ్‌కు నోటీసు జారీ అయ్యింది. అధికారులు ఇచ్చిన నోటీసు ఆధారంగా తనకు సొసైటీలో డైరెక్టర్ల మద్దతు పూర్తిగా ఉన్నదిని చైర్మన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 29వ తేదీ వరకు హైకోర్టు స్టే ఇచ్చింది. గడువు సోమవారం ముగియడంతో మంగళవారం పొనకల్ సొసైటీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు డీసీవో వివరించారు.

ఫిబ్రవరి 1 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

మంచిర్యాల అర్బన్, జనవరి 29 : ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు డీఐఈవో శైలజ తెలిపారు. మూడు విడుతలుగా ఈ ప్రాక్టికల్స్ ఉంటాయని వివరించారు. మొదటి విడుత ఫిబ్రవరి 1 నుంచి 5వ తేదీ తేదీ వరకు.., రెండో విడుత 6 నుంచి 10వ తేదీ వరకు.., మూడో విడుత 11 నుంచి 15వ తేదీ వరకు ఉంటాయన్నారు. ఇందుకు జిల్లాలో 36 (పది ప్రభుత్వ కళాశాలు, పది ప్రైవేటు కళాశాలలు, 16 సెక్టార్లలో) పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 8,206 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 16వ తేదీన ఉంటాయని వివరించారు. గతంలో ఎథిక్స్ అండ్ మోరల్ వాల్యూస్ పరీక్ష రాయని విద్యార్థులకు 17వ తేదీన, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష 19వ తేదీన ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు రెండు సెషన్లుగా (ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు) పరీక్షలుంటాయన్నారు. జిల్లాలో మొత్తం ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 7,106 మంది ఉండగా, సెకండియర్ విద్యార్థులు 7,031 మంది ఉన్నారని వివరించారు. హాల్ టికెట్లను ఆయా కళాశాలల్లో తీసుకోవాలని, పరీక్షలకు టైం టేబుల్ ప్రకారం విధిగా హాజరు కావాలని విద్యార్థులకు సూచించారు.

బీఎస్ఐ నూతన కమిటీ

సీసీసీ నస్పూర్, జనవరి 29 : నస్పూర్‌కాలనీలోని సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బీఎస్ఐ) జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కే యుగంధర్‌సాయి, ప్రధాన కార్యదర్శిగా ఎల్పుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడిగా వేముల కిరణ్, ఆవునూరి లచ్చన్న, కోశాధికారిగా సూరమల్ల రాంచందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుంటాల శంకర్, కార్యవర్గ సభ్యులుగా తోటపల్లి భూమన్న, సలహాదారులుగా పల్లె మల్లయ్య, సాగి సుమోహన్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పరందాములు, ఉపాధ్యక్షుడు డాక్టర్ సత్తయ్య, ప్రధాన కార్యదర్శి శీలం ప్రభాకర్, ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు గోషిక మల్లేశ్, జన విజ్ఞాన వేదిక నాయకులు ఎడ్ల కిష్టయ్య, బీఎస్ఐ నాయకులు ప్రేంకుమార్, జోసెఫ్, లక్ష్మణ్‌దుర్గే తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలి

మంచిర్యాలటౌన్, జనవరి 29 : మంచిర్యాల మున్సిపాలిటీలోని కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మిక యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ కోరారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ బాదావత్ సంతోష్‌కు వినతిపత్రం అందించారు. మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఎలక్ట్రీషియన్లు, ఫిట్టర్లు, డ్రైవర్లు, సానిటేషన్ వర్కర్లకు ప్రభుత్వ ఉత్తర్వులు, జీవోలను అనుసరించి వేతనాలు అందించాలని, జీహెచ్ఎంసీలో కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే ఇక్కడ కూడా నెలకు రూ.22 వేలు అందించాలని కలెక్టర్‌ను కోరారు. ఏండ్ల తరబడి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సరిపోక అప్పుల బారిన పడాల్సి వస్తుందన్నారు. కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. కార్మికుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని వారికి తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోహైల్‌ఖాన్, ఉప్పులేటి రామస్వామి, ఆత్మకూరు తిరుపతి, ఆవునూరి లింగయ్య, ఆవునూరి సుధాకర్, శ్రీనివాస్, ఎండీ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నస్పూర్, జనవరి 29 : ప్రజావాణిలో అందిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అదనపు కలెక్టర్ రాహుల్, ఆర్డీవో రాములుతో కలిసి ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల, మందమర్రి, ఊరు రామకృష్ణపూర్, నస్పూర్, ఎర్రగుంటపల్లి, గద్దెరాగడి, కన్నెపల్లి తదితర ప్రాంతాల నుంచి ప్రజలు కలెక్టర్‌కు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, జనవరి 29 : తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ బిట్ట సుధాకర్ తెలిపారు.

తాండూర్, జనవరి 29 : తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

కాసిపేట, జనవరి 29 : కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎంఏ అలీం అర్జీలు స్వీకరించారు. డిప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావు, ఏవో దేవులపల్లి వందన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

చెన్నూర్ టౌన్, జనవరి 29 : చెన్నూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో టీ శ్రీనివాస్ అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇఫ్తేకర్ అలీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పీ రజిత, మాధవి, ఉపాధి హామీ ఏపీవో జీ గంగాభవాని, ఐకేపీ ఏపీఎం బీ ప్రమీల, ఎంబీ ఏఈ ఏ సరిత, పంచాయతీ రాజ్ విభాగం డబ్ల్యూఐ వేణుగోపాల్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ ఎన్ లలిత, ఎంపీవో ఎండీ అజ్మత్ అలీ, అధికారులు పాల్గొన్నారు.

జీపీ భవనాలతో పాలన మరింత చేరువ

కోటపల్లి జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మంత్రి సురేఖ, సర్పంచ్ రాగం రాజక్క

కోటపల్లి, జనవరి 29 : గ్రామ పంచాయతీల నూతన భవనాలతో పాలన మరింత చేరువవుతుందని ఎంపీపీ మంత్రి సురేఖ అన్నారు. రూ.20 లక్షలతో నిర్మించిన కోటపల్లి, సర్వాయిపేట, వెలమపల్లి గ్రామ పంచాయతీ భవనాలను ఆయా సర్పంచ్‌లతో కలసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ప్రజలకు పాలనను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం పంచాయతీలకు భవనాలను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రాగం రాజక్క, పసునూటి వసంత కుమారి, గోనె సత్యనారాయణ, ఎంపీటీసీ చేకుర్తి సంగీత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాల వెంకటేశ్వర్ రావ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బైస ప్రబాకర్, మాజీ ఎంపీటీసీ రాగం స్వామి, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ గుర్రం రాజన్న, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు మారిశెట్టి విద్యాసాగర్, మండల నాయకులు మంత్రి రామయ్య, రాళ్లబండి శ్రీనివాస్, బీ మల్లయ్య, కొమిరెల్లి విజయ్, కోమట్ల శ్రీకాంత్, పిల్లి సమ్మయ్య, వార్డు సభ్యులు గ్రామ